K.నరసింహా చారి.
9866471343
రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు,
దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యు,
మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక



రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M : akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సిరెడ్డి సెల్ : 9059188532



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 10 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00




## దేశాన్ని చీల్చడమే

# ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 25 : పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేం దుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెం ట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు.

2లో



## ఉగ్రదాడికి నిరసనగా

# కొవ్వొత్తుల ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,ఏప్రిల్25 :పహల్గావ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్య పరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తు న్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా




నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పాక్ పౌరుల

# జాబితా పంపండి

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

(ఆకాంక్ష న్యూస్)



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపిం చాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

2లో

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను

# ప్రశ్నిస్తూనే వుంటాం

- హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



నిజామాబాద్, ఏప్రిల్ 25 : వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం

2లో

## నోవాటెల్‌లో భారత్

# సమ్మిట్ ప్రారంభం

- సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్25 : హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం

2లో

## నియంత్రణ రేఖ వద్ద

# ఉద్రిక్తతలు

## కాల్పులకు తెగబడ్డ పాక్ బలగాలు

శ్రీనగర్, (ఏప్రిల్ 25) : జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్‌ఓసీ దగ్గరకు

2లో

## సిద్దిపేటకు

# తెలంగాణకు పేగుబంధం

- ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు



(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, ఏప్రిల్ 25 : తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాద యాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్

2లో

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 25 : రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో

2లో

# వరుసగా రెండోరోజూ అదేపరిస్థితి

## – నష్టాల్లో ముగసిన స్టాక్ మార్కెట్లు

(ఆకాంక్ష న్యూస్)

ముంబై,ఏప్రిల్25:భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారాంతం శుక్రవారం)రెడ్ లో ముగిశాయి. మార్కెట్లు- నష్టాలతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. నిఫ్టీ 207.35 పాయింట్లు నష్టపోగా, సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమైంది. అయితే, ఇవాళ ఐటీ స్టాక్స్ మెరుగ్గా రాణించడం విశేషం. ఐటీ- మినహా, మిగతా అన్ని రంగాలలో.. మీడియా, మెటల్, పీఎస్ యూ, -టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 2 నుంచి 3 శాతం క్షీణించాయి. బిఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2.5 శాతం నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, టెంట్ నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. లాభపడిన వాటిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీ–సీఎస్, -టె–క్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ ఉన్నాయి. కొత్త డెరవేటివ్ సిరీస్ మొదలైన మొదటి రోజు మార్కెట్లు- బలహీనంగా ముగిశాయి. ప్రధానంగా భారత్ – పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మార్కెట్లో నష్టాలు కనిపించాయి. ఇవాళ ఉదయం మార్కెట్లు- మంచి గ్యాప్ అప్ తో ప్రారంభమైనప్పటికీ తర్వాత భారీ నష్టాలలోకి జారుకున్నాయి. నిఫ్టీ, సెన్సెక్స్ సెషన్ మొదటి అర్ధభాగంలో పదునైన క్షీణతను చూసింది. అయితే, కొన్ని హెవీవెయిట్ స్టాక్‌లు పుంజుకోవడంతో రెండవ సెషన్ కొంతమేర నష్టాలు తగ్గడానికి సహాయపడింది. చివరికి, నిఫ్టీ ఇండెక్స్ 0.86శాతం తగ్గి 24,039.35 వద్ద స్థిరపడింది. ఇవాళ అన్ని రంగాలు చాలా వరకు రెడ్‌లో ట్రేడ్ అయ్యాయి. రియాల్టీ, ఫార్మా, ఎనర్జీ టాప్ లూజర్‌లుగా నిలువగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సూచీలు రెండూ ఒక్కొక్కటి రెండు శాతం మించి నష్టాలతో ముగియడంతో బ్రాడర్ మార్కెట్లలో ఒత్తిడి మరింత స్పష్టంగా కనిపించింది. పెరిగిన భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెట్టు-బడిదారులను రిస్క్-ఆఫ్ విధానాన్ని అవలంబించడానికి ఉసికొల్పింది. మరోవైపు మొన్నటి వరకూ సాగిన బుల్ ర్యాలీ తర్వాత మదుపర్లు లాభాల బుకింగ్‌కు చూడ్డంతో ఈ పరిస్థితి ఎదురైంది.

# పాక్ హ్యాకర్ల పన్నాగం

## ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్

న్యూఢిల్లీ,ఏప్రిల్25 :పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ–మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ–ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ–మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# పాక్ పౌరుల జాబితా పంపండి

మొదటిపేజీ తరువాయి

మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# సుప్రీంలో బోరుగడ్డకు చుక్కెదురు

## బెయిల్‌పై హైకోర్టులోనే తేల్చకోవాలని సూచన

న్యూఢిల్లీ,ఏప్రిల్ 25 : వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీ–వల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ బోరుగడ్డ అనిల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అయితే అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని, నకిలీపత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందున ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవడం మంచిదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ బోరుగడ్డకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కాగా.. చర్చ్ స్థల వివాదంలో సీఐను బెదిరించారంటూ బోరుగడ్డపై కేసు నమోదు అయిన నేపథ్యంలో ఇటీవల అతడిని అనంతపురం కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టు వద్ద బోరుగడ్డ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెయిల్ కోసం తాను ఎలాంటి నకిలీ సర్టిఫికెట్లు- పెట్టలేదని, ఒరిజినల్ సర్టిఫికెట్‌నే ఇచ్చినట్లు- తెలిపారు. డాక్టర్ తనకు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. దీనిపై కోర్టులోనే నిజాలను తేల్చుకుంటానని చెప్పుకొచ్చారు. అవసరమైతే గూగుల్ టేక్ అవుట్ కూడా బయటకు తీసుకువస్తానని బోరుగడ్డ చెప్పడం సంచలనంగా మారింది.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం



మొదటిపేజీ తరువాయి

యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు.లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి

ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్రదాడిని ఖండించాయని, ప్రభుత్వా నికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు.' మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించిన వారిని కలుసుకున్నారు.

# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

## ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ,ఏప్రిల్25 : పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూనే వుంటాం...

మొదటిపేజీ తరువాయి

రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు.కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్–2025లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.



# కార్పొరేషన్ లో తమ గ్రామ విలీన ప్రక్రియను ఉపసంహరించాలని వినతి

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ప్రభుత్వం తెచ్చిన జీఓ ప్రతి ప్రాధానను ఉపసంహరించాలని కోరుతూ శుక్రవారం లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఇరికిల్ల శంకరయ్య, అర్షనపల్లి శ్రీనివాస్ లు ఇంచార్జి ఎంపిడిఓ వేణుమాధవ్ కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ గ్రామాన్ని గ్రామపంచాయితీ గానే కొనసాగించాలని ఇప్పటికే ఓపెన్ కాస్టు బొగ్గుబాయి కోసం వందలాది ఎకరాల విలువైన వ్యవసాయ భూములను త్యాగం చేసి ఇంటి ఆవరణలోని పెరటిలో ఆకు కూరలు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని మున్సిపల్ కార్పొరేషన్ లో తమ గ్రామం విలీనం అయితే ఉపాధి హామీ పథకం కోల్పోతామని వారు పేర్కొన్నారు. అలాగే పెరటి స్థలంలో ఆకుకూరలు పండించు కోవడంతో పాటు కేవలం ఉపాధి పథకం మీదనే అదారి పడి బతికే మాకు కార్పొరేషన్ లో విధించే పన్నుల భారం ఎలా మోస్తామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖన్ సింగ్ మానవత దృక్పధంతో అలోచించి తమను ఆదుకోవాలని తమ గ్రామ ప్రజల పక్షాన వేడుకుంటున్నాని అన్నారు.

# మేడే వేడుకలను చికాగో అమర వీరులను, స్మరిస్తూ జరుపుకుందాం

## - తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, గట్టయ్య, కుమారస్వామి



గోదావరిఖనిటౌన్(ఆకాంక్ష న్యూస్) : మేడే వేడుకలను చికాగో అమర వీరులను సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి ఆసువులు బాసిన వారిని స్మరిస్తూ జరుపుకుందామని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కామెర గట్టయ్య,మిట్టపల్లి కుమారస్వామి, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మేడే వేడుకలను పండుగలా కాకుండా అమరవీరుల అమరత్వాన్ని గుర్తిస్తూ జరుపుకోవాలని కోరారు. చికాగో అమరవీరుల మేడే స్ఫూర్తిగా సింగరేణిలో బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణపై, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చాలన్న ప్రయత్నాలపై పోరాటాలను సాగిద్దామని, మే 20న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని కోరారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం మే 20న సమ్మె విజయవంతం కోసం గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు పెద్దన్న పాత్రను పోషించాలని కోరారు. ప్రైవేటీకరణను వ్యతిరేకించిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ, సింగరేణి సంస్థ బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొనేలా అనుమతి ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు లేఖ రాయడాన్ని వ్యతిరేకించారు. అలాగే అటవీ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను ఆపాలని, ఆపరేషన్ కగార్ తో అమాయక ఆదివాసీలు రోడ్డు పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సమ్ము రాజయ్య,ప్రసాద్ రెడ్డి,పోగుల రవీందర్, నీరటిశంకర్, జారగొండ బీరయ్య,డాక్టర్ జెవి రాజు, వెంకటేశం,వేణు,నరేష్,శ్యామ్,శ్రీనివాస్,సాయి,లక్ష్మీనారాయణ,ఇనుముల రాజమౌళి,అంబాల రాజ్ కుమార్,ఎండీ షారుక్ , పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన

# రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖనిటౌన్(ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని,రామగుండం పట్టణంలో పలు కుటుంబాలను బీఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే....బైక్ పై నుండి అదుపు తప్పి కింద పడి గాయపడిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్ ను శుక్రవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పరమర్శించారు. కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న రామగుండం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాడిశెట్టి రవి, 1వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ సజ్జు తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కొండ్రు రమాదేవి మామ స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పల్లికొండ నరేష్ అమ్మమ్మ అనారోగ్యంతో పరమపదించాగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. విలేజ్ రామగుండం కు చెందిమ తేజ భార్య మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక మాజి కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్,కుమ్మరి శ్రీనివాస్,నాయకులు నారాయణ దాసు మారుతి,పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,కతెరమల్ల నర్సింగ్,ఇందరపు మల్లేష్,రామరాజు , వడ్లూరి మహేందర్, ఉన్నారు.

# పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి

## - టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయూసీఐ గోదావరిఖనిలో 139వ మేడే పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ... దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ,సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు.

కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో





139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం మార్త రాములు తుళ్ల శంకర్ ఇనుగాల రాజేశ్వర్ కలవల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను రూపు మాపేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

## - సీఐటియు రాష్ట్ర అధ్యక్షుడు,తుమ్మల రాజారెడ్డి





గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను రూపుమాపేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సీఐటియు రాష్ట్ర అధ్యక్షుడు,తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 11 వ బొగ్గు గని లో జరిగిన ద్వారకా సమావేశంలో పహల్గామ్లో ఉగ్రవాది దాడిలో మరణించిన భారత యాత్రికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.అనంతరం తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ..భారత యాత్రికులపై పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులపై దాడికి సిద్ధమవుతుందని అందులో భాగంగానే కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టి గుత్తే పెట్టుదారులకు యజమాన్యాలకు కట్టు బానిసలుగా పని చేసే విధంగా చర్యలు తీసుకోబోతుందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ లో సమ్మె హక్కు తొలగించిందని, ఎనిమిది గంటల పని దినం తీసేసి 12 గంటలు పని చేయాలని నిర్ణయించిందని కనీస వేతనాల నిర్ణయం యజమాన్యాల దయాదాక్షణల మీద ఉంటుందన్నారు. ఏదైనా సంస్థ నష్టాల్లో ఉంటే గ్రాడ్యుటి పిఎఫ్, తదితరాల అలవెన్సులు ఇవ్వనక్కర్లేదని లేబర్ కోడ్స్ లో పొందపరిచారని తెలియజేశారు. సమ్మె చేస్తే నష్టపరిహారంతో పాటు జైలు శిక్షలు కూడా విధించే అవకాశం ఉందని ఇలాంటి పరిస్థితులలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేబర్ కోడ్స్ రక్షణ కోసం మే 20న దేశవ్యాప్త సమ్మె చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ పిలుపులో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జంగపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన అర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి జెల్లగజేంద్ర, సహాయ కార్యదర్శి, అర్జున్, తో పాటు అర్జీ-1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్,తోట నరహరిరావు,జెల్ల గజేంద్ర,బుగ్గారం శ్రీనివాసరావు, జంగాపల్లి మల్లేష్ , సూర మహేందర్, సమ్మయ్య,సిహెచ్ దేవేందర్, శివ,రణవేణి హరీష్. కార్మికులు, పాల్గొన్నారు,

# జె ఎన్ టీ యూ హెచ్ మంథనిలో 7వ రోజు కొనసాగుతున్న సమ్మె

రామగిరి(ఆకాంక్ష న్యూస్) : జె ఎన్ టీ యూ హెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కోఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఏడో రోజు వినూత్నంగా కొనసాగించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రమాద స్థాయిలో ఉన్న ఎండ తీవ్రతలో సైతం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా ఒంటి కాలుపై నిల్చొని కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న మాలాంటి కాంట్రాక్టు అధ్యాపకులను గతంలో రెగ్యులర్ చేయడం జరిగిందని, అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన చట్టం ద్వారా రెగ్యులరైజ్ చేశారని తెలిపారు. అదే విధంగా మాకు కూడా న్యాయం జరగాలని కోరారు.



# రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం

## దరఖాస్తుల పరిశీలన.. పరిశీలనలో సొమ్మసిల్లి పడిపోయిన దరఖాస్తుదారుడు



గోదావరిఖనిటౌన్(ఆకాంక్ష న్యూస్) :రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ గత మూడు రోజులుగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సాగుతొంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రోజు రెండు, మూడు బ్యాంకు శాఖ అధికారులు ఈ పరిశీలన జరుపుతున్నారు. పెద్ద సంఖ్యలో ధరఖాస్తు దారులు తరలి వస్తుండగా, బ్యాంకు శాఖల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ పథకానికి నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 11, 500 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా ఈనెల 30 వరకు ఆయా బ్యాంకు శాఖల ఆధ్వర్యంలో ధరఖాస్తు పరిశీలన కొనసాగనున్నాయి. అభ్యర్థుల ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్, పాన్, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ ,కుల ధృవీకరణ అధికారులు పరిశీలన చేస్తున్నారు. ఎండ వేడి బారిన పడకుండా కౌంటర్ లకు వేర్వేరుగా పైన టెంట్లు వేసి ,కింద కార్పెట్ లు పరిచామని...చల్లని మంచి నీటితో పాటు ఎయిర్ కూలర్లు కూడా ఏర్పాటు చేశామని మున్సిఫల్ అధికారులు చేపుతుండగా సరైన ఏర్పాట్లు లేక పోవటంతో ఈ పరిశీలనలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని, తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు దరఖాస్తు దారులు అంటున్నారు. ఐతే శుక్రవారం కార్యాలయం హాల్ లో ఈ పరీశీలన చేపట్టగా జనంతో హాల్ క్రిక్కిరిసి పోయింది. ఖని లెనిన్ నగర్ కు చెందిన సం తోష్ కుమార్, అనే ధరఖాస్తుదారుడు సొమ్మసిల్లి పడిపోయాడు. కాగా ఫిట్స్ తో పడిపోయిన లెనిన్ నగర్ నివాసి సంతోష్ కుమార్



అలియాస్ చంటిని మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వాహనంలో జి జి హెచ్ ఆసుపత్రికి తరలించగా కోలుకుంటున్నారని, నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ఆసుపత్రిలో సంతోష్ కుమార్ తో మాట్లాడినట్లుగా తెలిపారు. మూర్ఛరోగి కావడంతో రెండు రోజులుగా టాబ్లెట్స్ వేసుకోకపోవడంతో అస్వస్థతకు గురయినట్టుగా వైద్యులు చెప్పారని నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు.కాగా స%శీ%తోష్ కుమార్ ఆరోగ్య పరిస్థితిపై అదనపు కలెక్టర్ అండ్ కమీషనర్ అరుణశ్రీ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# లేబర్ కార్డుల పేరుతో దోపిడీ పర్వం...


**- నాకు అధికారుల మద్దతు ఉందంటూ రెచ్చిపోతున్న వైనం...**

**- ఈయన మీ సేవకు మాత్రమే ప్రత్యేకత ఏమిటి..?**

మార్కండేయ కాలనీ(ఆకాంక్ష న్యూస్) : కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత కోసం తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా నమోదైన కార్మికుల పిల్లలకు ప్రస్తుత సమయంలో 30 వేల రూపాయలను లేబర్ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. అయితే దీనిని ఆసరా చేసుకుని లేబర్ కార్డు దరఖాస్తు చేయడానికి నిరుపేదల నుండి గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన ఓ మీసేవ నిర్వాహకుడు దన దాహంతో అందిన కాడికి దండుకుంటున్నాడు. ప్రభుత్వ నిబంధనల మేరకు నూతన లేబర్ కార్డు దరఖాస్తు చేసుకోవడానికి 110 రూపాయలను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అమాయక ప్రజల నుండి ఒక్కో దరఖాస్తుకు సుమారుగా 250 రూపాయలకు పైగా డబ్బులను చేస్తూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇదిలా ఉండగా తనకున్న పలుకుబడితో ఇదేమిటని ఎవరైనా అడిగితే నేను ప్రధాన విభాగంలో సమాచార సేకరణలో పని చేస్తున్నానంటూ ఇతరులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సదరు మీ సేవ నిర్వాహకుడిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. లేబర్ కార్డుల పేరుతో దోపిడీకి పాల్పడుతూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న సదరు వ్యక్తికి కొంత మంది అండదండలు ఉన్నాయని దీంతో తను ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**ఈయన మీ సేవకు మాత్రమే ప్రత్యేకత ఏమిటి....**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎవరి నోట విన్న ఎక్కడ చూసినా సదురు మార్కండేయ కాలనీ మీసేవ నిర్వాహకుడి పేరు మాత్రమే వినిపించడం వెనక ఆంతర్యం ఏమిటి... ఈయన అధికారులకు ఎంత చెబితే అంత.. అనడం వెనుక మర్మం ఏమిటి...? కేవలం ఈయన దగ్గర మాత్రమే లేబర్ కార్డుల ప్రత్యేకత ఎందుకు ఉంది. అనేది అంత చిక్కని సమస్యగా మారింది. దీనిని ఆసరా చేసుకుని అందిన కాడికి దండకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. సదురు మీ సేవ నిర్వాహకుడిపై ఇప్పటికే ఎన్నో రకాలుగా ఆరోపణలు వినిపిస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అంతేకాదు ఈయన మీ సేవలో ప్రతి పనికో రేటు కూడా తానే నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. లేబర్ కార్డు దరఖాస్తు చేసుకొని నేరుగా కార్డు రావాలంటే ఒక రేటు... దరఖాస్తు చేసిన దరఖాస్తు పేపర్లను కార్యాలయంలో అందజేయాలంటే మరో రైతు విధంగా నిర్ణయించుకొని అమాయక ప్రజల నుండి ఇష్టా రాజ్యంగా దోచుకుంటున్నాడని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సదురు మీసేవ నిర్వాహకుడిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..? లేక ఆయన అన్నట్లుగానే మీసేవ నిర్వాహకుడి పలుకుబడిని ఉపయోగించి అలాగే జోరుగా చెలమని అవుతారనేది వేచి చూడాల్సిందే...



**ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...**
**రామగుండం లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్ వెల్లడి...**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి లేబర్ కార్డుల పేరుతో దోపిడీకి గురి చేస్తే సదురు మీసేవకుడిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసి చర్యలను తీసుకుంటామని లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్ ఆకాంక్ష న్యూస్ ప్రతినిధికి తెలిపారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని విచారణ చేపడతామని అన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లెపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏ కు రూ. 2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలన్నారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేశాల మేరకు మండలంలో సహకార సంఘం ఆధ్వర్యంలో 35 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి మొండయ్య, ఉడుత మాధవి పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ సురేష్ రెడ్డి, నాయకులు అజీంఖాన్, జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎడ్ల ప్రమీల, తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -మున్సిపల్ కమిషనర్ మంథని



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు సైబర్ నేరగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పురపాలక సంఘం కమిషనర్ ఎన్ మనోహర్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యాపారస్తులకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మున్సిపల్ కార్యాలయము నుండి మాట్లాడుతున్నామని, ట్రేడ్ లైసెన్స్ డబ్బులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించాలని లేక పోతే ఫైన్ వేసి సీజ్ చేస్తామని బెదిరించి వసూల్లకు పలుపడుతున్నారన్నారు. ఇప్పటి వరకు మున్సిపల్ పరధిలో అనేక దుకాణదారులకు ఫ్రాడ్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు సమాచారముందన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు నేరుగా మంథని మునిసిపల్ ఆఫీస్ కి వచ్చి పన్నులు చెల్లించాలని, గుర్తుతెలియని నెంబర్లనుండి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.




# ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఎరువుల దుకాణాల బంద్

మంథని (ఆకాంక్ష న్యూస్) : కశ్మీర్ లోని పహల్గాంలో హిందు పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా మంథనిలో ఎరువుల దుకాణ యజమానులు శుక్రవారం బంద్ నిర్వహిచారు. మంథని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. అమాయక పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను బహిరంగంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సంక్షేమం... అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

- కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుంది.. ప్రజలకు ఉపయోగపడుతుంది
- అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మా లక్ష్యం
- పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం
- పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత
- శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు
- పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్












పిఠాపురం(ఆకాంక్ష న్యూస్) : కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పిఠాపురం ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించే పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొనే ప్రభుత్వం. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుందన్నారు.

ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేబ్రోలు గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో హరికథలు, చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా రూ.48 లక్షల అంచనా వ్యయంతో కాలక్షేప మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, దీని ద్వారా దేవాలయానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. గొల్లప్రోలు మండలంలోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ.1 కోటి 32 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. దీని ద్వారా దేవాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

**ఉచిత టార్పాలిన్లతో రైతులకు అండ**

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలు, కాపు వర్గాల్లోని ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థాకాభివృద్ధి కోసం ఉచిత ప్రాథమిక కుట్టు మిషన్ల శిక్షణ పథకాన్ని ప్రారంభించింది. శిక్షణకు ఎంపికైన వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పథకంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను ఈ రోజు పంపిణీ చేశాం. అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను ఆదుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిన్న, సన్నకారు రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు రూ. 26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా అందజేశాం.

# మే నెల మొత్తం అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ఇవ్వాలి






- సిఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అంగన్వాడిల ఆందోళన
- జిల్లా కలెక్టరేట్ , ఐసిడిఎస్ పిడి కార్యాలయల్లో వినతి పత్రాలు

మంచిర్యాల జిల్లా(ఆకాంక్ష న్యూస్) : అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్, యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడి ఉద్యోగులకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సూపరిండెంట్, ఐసిడిఎస్ పిడి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కు వేర్వేరుగా వినతిపత్రలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కూడాపై తరగతి విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించిందని . కానీ అంగన్వాడి కేంద్రాలకు మాత్రం వేసవి సెలవులు ఇంకా ప్రకటించలేదని అన్నారు. మరి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు ఐదు సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు. ఇప్పటికే జిల్లాలో రాష్ట్రంలో ఎండ తీవ్రతను తట్టుకోలేక చాలామంది చనిపోతున్నారని ఇంత ఎండలో అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను వారి తల్లిదండ్రులు ఎండలకు భయపడి సరిగ్గా పంపించడం లేదన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల ఆరోగ్యం, రక్షణ కూడా ప్రభుత్వానికి అవసరమే అందుకే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మే నెల మొత్తం కూడా అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క కూడా మే నెల సెలవులు ఇస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ కేంద్రాలకు ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు వేసవి సెలవులు కూడా ఇచ్చిందన్నారు. కాబట్టి అంగన్వాడి కేంద్రాల పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సెలవులు మంజూరు చేయాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు, సవిత విరోనిక అనురాధ పద్మ ప్రవీణ శారద సువర్ణ సుగుణ ,చిందం వెంకన్న, పళ్ళికొండ శేఖర్ జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

## - రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు
## - పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు

(ఆకాంక్ష న్యూస్)



ఇస్లామాబాద్, ఏప్రిల్ 25 : పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధికారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కొంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహజాబ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే,భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ-వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ- వాఘా సరిహద్దును మూసివేశారు.

# ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

## - టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
## - క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్

(ఆకాంక్ష న్యూస్)



లాహోర్, ఏప్రిల్ 25 : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

## - ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం
## - పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

(ఆకాంక్ష న్యూస్)



లాహోర్, ఏప్రిల్ 25 : తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్నమిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖవద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

## - అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు
## - ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి

(ఆకాంక్ష న్యూస్)





విశాఖపట్టణం, ఏప్రిల్ 25 : పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖవాసి చంద్రమౌళి అంతి మయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు

## - కాల్పులకు తెగబడ్డ పాక్ బలగాలు

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 25 :జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టు-గా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది. మంగళవారం పహల్గామ్ ఉగ్ర దాడిలో దాదాపు 26 మంది చనిపోగా.. పదుల కొద్దీ గాయాలు పాలయ్యారు. ఇక మృతదేహాలను ఆయా ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ దాడిలో 5-6 ఉగ్రవాదులు పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఈ ముష్కరులకు స్థానికులు కూడా సపోర్ట్ చేసినట్లు- వార్తలు వినిపిస్తున్నాయి.

# సింధు జలాలు ఆపేస్తే మీ ఊపరి ఆపేస్తాం

## మోడీ లక్ష్యంగా హాఫీజ్ ప్రేలాపనలు

(ఆకాంక్ష న్యూస్)

లాహోర్,ఏప్రిల్ 25 : పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారు కూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్‌గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు- గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది. ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

## - పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం
## - తీవ్రంగా తప్పుపట్టిన అమెరికన్ ప్రభుత్వం

(ఆకాంక్ష న్యూస్)

వాషింగ్టన్, ఏప్రిల్ 25 : పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ-మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తల్లో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలిటెంట్లు గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూదిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు-చేసుకొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు.

# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

## -దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

(ఆకాంక్ష న్యూస్)

గౌహతి, ఏప్రిల్ 25 : అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్ర వాదులకు మద్దతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాం లో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకు ముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటన లను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

## - పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు
## - హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

(ఆకాంక్ష న్యూస్)



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్ర వాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గందేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి.

# ఆరోగ్యం



## ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

### ఇంతటి ప్రమాదకర సమస్యలు వస్తాయని తెలుసా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు**

**శరీరానికి చల్లదనం**

ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు.

**డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది**

కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది. చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర: కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలు: కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## వెల్లుల్లి పులుసు



ఇప్పుడైతే అన్నంలో కూడా టమాటో సాస్ వేసుకొని తినేస్తున్నారు. దీంతోపాటు రకరకాల ఫ్యాన్సీ, ఫ్యాన్సీ వంటలు చేసుకొని తింటున్నారు. దీని కారణంగా అనారోగ్యం పాలవడంతో పాటు శరీరానికి ఎలాంటి పోషకాలు అందడం లేదు. కానీ మన పూర్వికులు చాలా ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వారు. అందులో ఒకటే వెల్లుల్లి పులుసు. దీనిని చింతపండు పులుసు మాదిరిగానే చేసుకుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వెల్లుల్లి పులుసును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము. పూర్తిగా చదివి మీరు కూడా ట్రై చేయండి.

వెల్లుల్లి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు: చింతపండు - 50 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు - 10-15 ఉల్లిపాయ - 1 (చిన్నది) పచ్చిమిర్చి - 2-3 (మీ రుచికి తగినట్లు) కరివేపాకు - 2 రెబ్బలు ఆవాలు - 1/2 టీస్పూన్ మెంతులు - 1/4 టీస్పూన్ ఇంగువ - చిటికెడు పసుపు - 1/2 టీస్పూన్ కారం పొడి - 1 టీస్పూన్ (మీ రుచికి తగినట్లు) ధనియాల పొడి - 1 టీస్పూన్ ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

వెల్లుల్లి పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును వేడి నీటిలో నానబెట్టి, గుజ్జు తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి, ఆవాలు, మెంతులు మరియు ఇంగువ వేయాలి వేసుకొని వేయించుకోవాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి మరియు ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో వెల్లుల్లి రెబ్బలను కూడా వేసి కొద్దిసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు, పసుపు, కారం పొడి, ధనియాల పొడి మరియు ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం పులుసును కాసేపు ఉడకనివ్వాలి, అది చిక్కబడే వరకు అలానే ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసి దించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే, మన పూర్వీకుల స్టైల్‌లో వెల్లుల్లి పులుసు సిద్ధమైనట్లే.

తెలుగు వంటలు

## మన పూర్వికులు చేసుకునే ఎండు రొయ్యల కారంపొడి



చాలా మందికి రొయ్యలు అంటే ఇష్టం ఉంటుంది. రొయ్యలతో చేసుకునే వంటలు ఏవైనా చాలా అద్భుతంగా ఉంటుంది. రొయ్య వేపుడు, రొయ్యల పులుసు, రొయ్యల కూర తినడానికి చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి రొయ్య తింటే ఆ రుచి మళ్ళీ జన్మలో మర్చిపోరు. అంతటి రుచి ఉన్న ఆ రొయ్యలతో కారం పొడి చేసుకుంటారు. దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి జన్మలో మర్చిపోలేరు. అయితే ఈ ఎండు రొయ్యలతో కారంపొడి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎండు రొయ్యల కారంపొడి తయారీకి పదార్థాలు: ఎండు రొయ్యలు - 1 కప్పు ఎండు మిరపకాయలు - 10-15 (మీ రుచికి తగినట్లు) ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు - 5-6 చింతపండు - చిన్న ముక్క ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రంగా కడిగి, నీరు లేకుండా ఆరబెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి, ఎండు రొయ్యలను దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలను కూడా వేయించుకోవాలి. వేయించుకున్న పదార్థాలన్నిటిని చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత, మిక్సీ జార్‌లో వేయించుకున్న పదార్థాలు, చింతపండు, ఉప్పు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవచ్చు. ఈ కారంపొడిని వేడి వేడి అన్నంతో నెయ్యి వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది.

## పేదవాడి అమృతం..



ఎండాకాలం దాదాపుగా వచ్చేస్తుంది. సమ్మర్ లో వేడి తాపాన్ని తట్టుకునేందుకు చాలామంది కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. అయితే దీని వల్ల అనారోగ్యాలకు గురయ్యే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. కాబట్టి మన పూర్వీకుల మాదిరిగా పున్నీళ్లను హాయిగా సమ్మర్ లో ఆస్వాదిస్తే ఆ టేస్ట్ కి స్వర్గంకనబడతది.పున్నీళ్లను అన్నంలో కలిపి తిన్నా, కూల్ డ్రింక్ లా ఎలా తీసుకున్నా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పున్నీళ్ల అన్నం తినడం వల్ల బాడీలో ఎండ తాపాన్ని తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా చూస్తుంది. శరీరంలోని వేడిని తర్వగా తగ్గించే పాతకాలం నాటిపున్నీళ్లని ఎలా చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పున్నీళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు -గంజినీళ్లు -వాటర్ -ఉప్పు -మిగిలిన చద్దన్నం -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -ఊరగాయ. పున్నీళ్ల తయారీ విధానం -ముందుగా అన్నాన్ని గంజి వార్చుకునేలాగా వండుకోవాలి. -గంజినీళ్లను ఓ గిన్నెలోకి వంపుకొని పక్కనపెట్టుకొని పూర్తిగా చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత గంజికి పట్టే మీగడను తీసివేయాలి. -ఇప్పుడు ఆ గంజిలో 1 గ్లాస్ వాటర్ పోసి మూత పెట్టి కదిలించకుండా 3 రోజులు పక్కన పెట్టేయాలి. -3 రోజుల తర్వాత మూత తీసి చూస్తే గంజి అడుగకు వెళ్లి పైకి తేరుకున్న వాటర్ నే పున్నీళ్లు అంటారు. అడుగున ఉన్న వాన్ని మడ్డి అంటారు దాన్ని వాడుకోకూడదు. పున్నీళ్లను మరో గిన్నెలోకి మెల్లిగా వంపుకోవాలి. -పున్నీళ్లలో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని దాన్ని ఆస్వాదించడమే. -అలాగే ఇంట్లో మిగిలిపోయిన అన్నాన్ని కూడా పున్నీళ్లలో వేసి రాత్రంతా ఉంచితే తెల్లవారిన తర్వాత దాన్ని మజ్జిగన్నం తిన్నట్లు తినేయడమే. ఉల్లిపాయ పర్చిమిర్చి లేదా ఊరగాయతో నంజుకుంటూ తినవచ్చు.

## పాత కాలం నాటి పుల్లట్టు



పుల్లట్టు పేరు ఎప్పుడైనా విన్నారా? పూర్వం పల్లెటూర్లలో షాపులలో రూపాయికి నాలుగు పుల్లట్లు ఇస్తుండేవాళ్లు. చాలా చాలా టేస్టీగా ఈ పుల్లట్లు తింటూ ఉంటే ఎన్నైనా అలా పోతూ ఉంటాయి. ప్రస్తుతం సిటీల్లో రోడ్డు పక్కన బండ్లమీద కూడా పుల్లట్లు అమ్ముతున్నారు. ఈ పాతకాలం నాటి పుల్లట్టుని మీరు కూడా మీ ఇంట్లో చేయాలనుకుంటే చాలా సింపుల్ గా చేసుకోవచ్చు. పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు -రేషన్ బియ్యం -పెరుగు -మజ్జిగ -ఉప్పు -జీలకర్ర

పుల్లట్టు తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో 1 కప్పు పెరుగు,అరకప్పు నీళ్లు పోసి బాగా కలిపి కనీసం 3 గంటలు నానబెట్టాలి. -తర్వాత ఈ మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి పిండిని ఓ గిన్నెలో వేసుకోవాలి. పిండి దోశ పిండి కన్నా ఇంకా కొంచెం పలుచగానే ఉండాలి.

-ఇప్పుడు పిండిలో కొంచెం నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర వేసి కలిపి మూతపెట్టి 1 గంటసేపు పక్కనపెట్టుకోండి.

-తర్వాత పిండి పులుస్తుంది. అప్పుడు పెనం మీద దోశలుగా వేసుకోవడమే. అంతే పుల్లట్టు రెడీ. ఒక్క చుక్క ఆయిల్ కూడా వేయకుండానే మందంగా దోశెలు పోసుకోవచ్చు.

# సినిమా న్యూస్



# సమంత క్రిప్టిక్ పోస్ట్ వైరల్




సమంత రూత్ ప్రభు వృత్తి గత జీవితం ఎలా ఉన్నా, సామాజిక సేవలతో ఎప్పుడూ మీడియా హెడ్ లైన్స్ లో నిలుస్తుంది. సామ్ ప్రత్యూష పేరుతో ఒక ఎన్జీవోని రన్ చేస్తూ అనాథలు, పేదలు, అవసరార్థులను ఆదుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా సమంత సోషల్ మీడియాలో ఆసక్తికర వ్యాఖ్యను పోస్ట్ చేసారు. %--%మనం పుట్టింది ఇతరులకు సహాయం చేసేందుకే. సమాజం మనం ఎంత సంతోషంగా ఉన్నాము అన్నది చూడదు. మన వల్ల ఇతరులకు ఎంత సాయం అందింది అనేదే చూస్తుంది! అని రాసారు. నిజమే సమాజం పోకడ గురించి సమంత బాగా సంగ్రహించింది. సామ్ వరుస చిత్రాల్లో నటిస్తూ 100 కోట్లు పైగా ఆర్జించిందని ఇంతకుముందు కథనాలొచ్చాయి. ఆర్థికంగా బాగా స్థిరపడిన సమంత వీలున్నంత వరకూ అవసరంలో ఉన్నవారికి సాయం అందిస్తున్నారు. ఇక సామ్ కెరీర్ మ్యాటర్ క వస్తే... నందిని రెడ్డి దర్శకత్వంలో మా ఇంటి బంగారం లో సమంత నటిస్తోంది. ఆ ఇద్దరి కాంబినేషన్ లో నే ఓ బేబి వచ్చి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు మరోసారి ఈ జోడీ కలిసి పని చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది.

# రష్మికని మందలించేలా లేరా..?



నేషనల్ క్రష్ రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో ఫుల్ ఫాం లో ఉంది. ఆమె సినిమాలో ఉంది అంటే చాలు సినిమా సూపర్ హిట్ అనే టాక్ ఉంది. అందుకు తగినట్టుగానే వరుస హిట్లు కనిపిస్తున్నాయి. అందుకే రష్మిక కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారు. మొన్నటిదాకా సౌత్ ప్రొడ్యూసర్స్ కి అందుబాటులో ఉన్న రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో పెరిగిన తన క్రేజ్ తో రెమ్యునరేషన్ పెంచేసిందని టాక్. దాని వల్ల సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాలకు దూరమైందని తెలుస్తుంది. హిట్లు పడుతుంటే ఎవరైనా రెమ్యునరేషన్ పెంచడం కామన్. అందులో నేషనల్ లెవెల్ లో రష్మిక అందుకుంటున్న హిట్లు వందల కోట్ల కలెక్షన్స్ ఇవన్నీ ఆమె రేంజ్ మరింత పెంచాయి. ఈ క్రమంలో రష్మిక ఇప్పుడు తీసుకుంటున్న రెమ్యునరేషన్ కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తుందని టాక్. మొన్నటివరకు సినిమా 6 నుంచి 8 కోట్ల దాకా భారీ రెమ్యునరేషన్ తీసుకుందట రష్మిక. ఐతే ఇప్పుడు తన దగ్గరకు వస్తున్న మేకర్స్ కి 10 కోట్లు ఇస్తేనే అన్నట్టుగా చెబుతుందట. రష్మిక మందన్న డిమాండ్‌కి నిర్మాతలు షాక్ అవ్వకపోగా ఆమె కోరినంత ఇచ్చి మరీ ఆమెను తీసుకోవాలని చూస్తున్నారట. హిట్ ఫాం లో ఉన్న రష్మిక కచ్చితంగా సినిమాకు ప్లస్ అవుతుందే తప్ప ఆమె రెమ్యునరేషన్ పెద్ద లెక్కేమి కాదనే వారు ఉన్నారు. మరోపక్క రష్మిక వాణిజ్య ప్రకటనలతో కూడా అదరగొట్టేస్తుంది. ఎలాగు సక్సెస్ ఫాం లో ఉ న్నాం కాబట్టి ఆ క్రేజ్ ని కొనసాగించేలా యాడ్స్ లో కూడా నటించేస్తుంది అమ్మడు. ఇలా తన ప్రతి స్టెప్ తో కెరీర్ కి ప్లస్ అయ్యేలా చేసుకుంటూ అదరగొట్టేస్తుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక ధనుష్ కుబేరతో పాటు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమా చేస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత మళ్లీ బాలీవుడ్ లో రెండు భారీ ప్రాజెక్ట్ లు ఉన్నట్టు తెలుస్తుంది. ఎంచుకునే పాత్రల్లో రష్మిక తన బెస్ట్ ఇస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. అదీగాక అమ్మడికి కాస్త లక్ కూడా కలిసి వస్తుంది. అందుకే హిందీ లో తను చేసిన సినిమాలు సూపర్ హిట్ అవ్వడమే కాకుండా తెలుగు నుంచి పాన్ ఇండియా రిలీజైన పుష్ప 1, 2 సినిమాలు కూడా బ్లాక్ బస్టర్ అయ్యి అమ్మడికి సూపర్ క్రేజ్ ఏర్పడేలా చేశాయి. ఐతే ఈ హిట్ మేనియాను కొనసాగించేలా రష్మిక ప్రయత్నాలు చేస్తుంది.

# ఊహించని ట్విస్ట్‌కు జాన్వీ సిద్ధంగా!



అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్..టాలీవుడ్ లో సత్తా చాటు తుంది. నటిగా తిరుగు లేకుండా దూసుకుపోతుంది. ఏకంగా స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ కంటే గొప్ప అవకాశాలు టాలీవుడ్ లో అందుకుంటుంది. ఇదంతా కేవలం శ్రీదేవి పై ఉన్న అభిమానంతో సాధ్యమవుతుంది? అన్నది అంతే వాస్తవం. జాన్వీ ట్యాలెంట్ చూసి వచ్చిన అవకాశాలు కావివి.

టాలీవుడ్ తో శ్రీదేవికి ఉన్న అనుబంధం..ఆ ఇమేజ్ తోనే ఇక్కడ అవకాశాలు వస్తున్నాయి. లేదంటే అంత టఫ్ కాంపిటీషన్ లో ఎంతో మంది ట్యాలెంటెడ్ భామల్ని పక్కన బెట్టి జాన్వీకి ఎలా కట్టబెడతారు అవకా శాలు. ఇది అంతా అంగీకరించాల్సిన వాస్తవం. ఆ సంగతి పక్కన బెడితే జాన్వీ కపూర్ కోలీవుడ్ లాంచింగ్ పై కూడా ఆసక్తి నెలకొన్న సంగతి తెలిసిందే. అమ్మడు అరవ ప్రాంతానికి ఎప్పుడు వెళు తుందంటూ సోషల్ మీడియాలో పెద్ద డిబేట్ సైతం నడిచింది. అక్కడా టాలీవుడ్ తరహాలో కోలీవుడ్ స్టార్లను టార్గెట్ చేస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ కోలీవుడ్ లో జాన్వీ ఎంట్రీ ఓ వెబ్ సిరీస్ తో షురూ చేస్తుంది. పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో ఓ వెబ్ సిరీస్ కు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని నెలలుగా రంజిత్ తో జాన్వీ టచ్ లో ఉన్నట్లు ..చర్చలు జరుపుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇది కంప్లీట్ గా జాన్వీని మెయిన్ లీడ్ లో పెట్టి చేస్తోన్న వెబ్ సిరీస్ . అణిచివేత, సామాజిక సమస్యలే ప్రధాన అంశంగా హైలైట్ చేస్తున్నారు. జులైలో షూటింగ్ మొదల వుతుంది. మొత్తానికి జాన్వీ తొలి వె బ్ సిరీస్ ఈ విధంగా షురూ అవుతుందని తాను కూడా ఊహించి ఉండదు. ఇంత వరకూ అమ్మడు బాలీవుడ్ లో కూడా వెబ్ సిరీస్ లు చేయలేదు.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!



రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు అంటే అమ్మడి మార్కెట్ మీద నమ్మకం తో పాటు కంటెంట్ మీద ఉన్న కాన్ఫిడెంట్ కూడా ఉంటుంది. ఐతే తమన్నా నెక్స్ట్ ఇలాంటి ఫిమేల్ సెంట్రిక్ ప్రాజెక్ట్ లు చేసినా కాస్త జాగ్రత్త పడితే మళ్లీ కెరీర్ జోష్ తెచ్చే రిజల్ట్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/ 2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com